


తేలికపాటి ఆహారం.. మంచి నిద్ర
పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి గురవుతుంటారు. ఇటువంటి సమయంలో ఆహార నియమాలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. 8లో



ప్రకృతి వ్యవసాయం సురక్షితం
ప్రకృతి వ్యవసాయం రైతుకు, భూమికి, పర్యావరణానికి సురక్షితం అని శాస్త్రవేత్తలు అన్నారు. ఉండి కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 8లో



న్యూస్‌రీల్

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలి



బంగారుగూడెంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్ : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు ప్రతిఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని అప్పారావుపేట, బంగారుగూడెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయి ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా ఓటు బ్యాంకు కూడగట్టాలన్నారు. 175 సీట్లకు 175 సాధించేలా పార్టీ శ్రేణులు శ్రమించాలన్నారు. ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, వైస్ ఎంపీపీ సూర్పని రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, మండల మహిళా అధ్యక్షురాలు నూనె రాధాకృష్ణకుమారి, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం డైరెక్టర్ చెన్నా జనార్దనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కొట్టు విశాల్, తమ్మిశెట్టి చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు



ముఖ్య నాయకులతో మాట్లాడుతున్న ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని వైఎస్సార్‌సీపీ ఉండి నియోజకవర్గ అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. నియోజకవర్గంలోని ఈశాన్యంలో ఉన్న పాలకోడేరు మండలంలోని కొండేపూడి నుంచి ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. రామచంద్రాపురం, వేంద్ర అగ్రహారం, కట్టవారిపాలెంలో ముఖ్య నాయకులను, కార్యకర్తలను కలిశారు. ఎమ్మెల్యేగా తనకు, నరసాపురం ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, బీసీ కులాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతపల్లి గురుప్రసాద్, జేసీఎస్ మండల కన్వీనర్ పాలా రాధాకృష్ణ, సర్పంచ్‌లు జంగం సూరిబాబు, బొల్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు చెల్లబోయిన పాపారావు, పెన్మత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్‌బాబు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, మొగల్లు ఉప సర్పంచ్ పెన్మత్స సీతారామరాజు ఆయన వెంట ఉన్నారు.

నిబద్ధతతో పనిచేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

భీమవరం (ప్రకాశంచౌక్): ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను ఆయన సందర్శించి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. కంట్రోల్ రూమ్‌కు ఎలాంటి కాల్స్ వస్తున్నాయి, ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆరా తీశారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటుచేసిన ల్యాండ్‌లైన్ నంబర్ల వద్ద నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్ 08816-299616, 08816-299617 నంబర్లకు మోడల్ కోడ్ ఉల్లంఘనపై అందిన ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. డీఆర్వో జె.ఉదయ భాస్కరరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, హౌసింగ్ పీడీ కానాల సంగీత్‌మాధుర్, ఎన్నికల సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఎన్నికల డీటీ ఎం.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

'ఓపెన్' పరీక్షలకు 1,823 మంది హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ కోర్సులకు పబ్లిక్ పరీక్షలు సోమవారం ఏలూరు జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 7 కేంద్రాల్లో పదో తరగతి తెలుగు పరీక్షకు 842 మందికి 735 మంది హాజరయ్యారు. ఉర్దూ పరీక్షకు ఏడుగురు అభ్యర్థులకు అందరూ హాజరయ్యారు. అలాగే 9 కేంద్రాల్లో ఇంటర్ తెలుగు పరీక్షకు 1,154 మందికి 1,064 మంది హాజరయ్యారు. హిందీ పరీక్షకు 19 మందికి 17 మంది హాజరయ్యారు.

బీసీలకు అగ్రపీఠం

సామాజిక న్యాయం.. సాధికారత లక్ష్యం

- జిల్లాలో బీసీలకు వైఎస్సార్‌సీపీ పెద్దపీట
- నరసాపురం లోక్‌సభ స్థానంలో తొలిసారిగా బీసీ మహిళకు అవకాశం
- ఏడు అసెంబ్లీ స్థానాలకు రెండు బీసీలకు కేటాయింపు
- గతంలో నామినేటెడ్ పదవుల్లోనూ జిల్లాకు సముచిత స్థానం




గూడూరి ఉమాబాల, నరసాపురం ఎంపీ అభ్యర్థి



కారుమూరి వెంకట నాగేశ్వరరావు, తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి



గుడాల గోపి, పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి





సాక్షి, భీమవరం: రాష్ట్రంలో బీసీల సాధికారతకు పెద్దపీట వేస్తున్న వైఎస్సార్‌సీపీ సార్వత్రిక పోరులో సముచిత స్థానం కల్పించింది. ఆరున్నర దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన నరసాపురం లోక్‌సభ స్థానాన్ని తొలిసారిగా బీసీ మహిళకు కేటాయించడం ద్వారా విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకు గాను రెండు చోట్ల బీసీలకే అవకాశం కల్పించింది.

బ్యాక్‌బోన్‌గా..

బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు సమాజానికి బ్యాక్‌బోన్‌గా భావిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారికి అన్నింటా అగ్రతాంబూళం ఇస్తున్నారు. జిల్లాలో 14.61 లక్షల ఓటర్లకు గాను 44 శాతానికి పైగా బీసీ ఓటర్లు ఉన్నారు. కేవలం ఓటు బ్యాంకుగానే తప్ప చంద్రబాబు పాలనలో రాజకీయంగా వారికి సరైన గుర్తింపు దక్కలేదు. బీసీ పక్షపాతిగా సీఎం జగన్ నామినేటెడ్ పదవుల్లో జిల్లాకు చెందిన బీసీలకు ప్రాధాన్యమిచ్చారు. గత ఎన్నికల్లో తణుకు నుంచి గెలుపొందిన కారుమూరి వెంకట నాగేశ్వరరావుకు పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రిగా కేబినేట్‌లో చోటు కల్పించారు. బీసీ నేత కవురు శ్రీనివాస్‌కు తొలుత జెడ్పీ చైర్మన్‌గా అనంతరం ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. శెట్టిబలిజ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా గుబ్బల తమ్మయ్య (తణుకు), మత్స్యకార వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా తిరుమాని నాగరాజు (నరసాపురం), మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు (పాలకొల్లు)కు టీటీడీ బోర్డు సభ్యునిగా, వేంద్ర వెంకటస్వామి (భీమవరం)కి డీసీఎంఎస్ చైర్మన్‌గా నియమించడం ద్వారా జిల్లాలోని బీసీలకు గుర్తింపు ఇచ్చారు.

రెండు అసెంబ్లీ స్థానాల్లో..

జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలకు గాను వైఎస్సార్‌సీపీ రెండు చోట్ల బీసీలకు అవకాశం ఇచ్చింది. తణుకు నుంచి యాదవ సామాజికవర్గానికి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి కారుమూరి బరిలో నిలపగా, పాలకొల్లు నుంచి శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి)కు అవకాశం కల్పించింది. మంత్రిగా కారుమూరి ఇప్పటికే తణుకు నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. ప్రజాదీవెన పాదయాత్ర ద్వారా గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నారు. పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్తగా ఇంటింటా ప్రచారం, సేవా కార్యక్రమాలతో నిరంతరం ప్రజలతో మమేకమవుతూ గుడాల గోపి కూటమి నేతల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తున్నారు.

తొలిసారిగా బీసీ మహిళకు..

1952లో ఏర్పడిన నరసాపురం లోక్‌సభ స్థానంలో ఇప్పటివరకు 17 సార్లు ఎన్నికలు నిర్వహించగా అగ్రవర్ణాలకు చెందిన వారికే రాజకీయ పార్టీలు ఇక్కడ ఎంపీ అభ్యర్థులుగా అవకాశం ఇస్తూ వచ్చాయి. అత్యధికంగా 15 సార్లు క్షత్రియ సామాజికవర్గానికి చెందిన వారు, రెండు సార్లు కాపు సామాజికవర్గానికి చెందిన వారు ఎంపీలుగా గెలుపొందారు. తొలిసారిగా బీసీ మహిళకు అవకాశం కల్పించిన రాజకీయ పార్టీగా వైఎస్సార్‌సీపీ చరిత్ర సృష్టించింది. శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన న్యాయవాది గూడూరి ఉమాబాలను తమ అభ్యర్థిగా ప్రకటించింది. బీసీలకు అవకాశం ఇస్తూ అధికారపక్ష నిర్ణయం ప్రతిపక్ష పొత్తు పార్టీలకు మింగుడు పడటం లేదు. వైఎస్సార్‌సీపీకి బీసీల నుంచి వస్తున్న స్పందనతో ఇంకా తమ అభ్యర్థిని ప్రకటించలేని పరిస్థితుల్లో కూటమి ఉంది. మరోపక్క తొలి బీసీ మహిళా ఎంపీగా చరిత్రలో నిలిచేందుకు కుల మతాలకు అతీతంగా అందరి మద్దతు కూడగట్టుకుంటూ ఉమాబాల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఎంపీగా తమకు తొలిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు బీసీ వర్గాల వారు ఉవ్విళ్లూరుతున్నారు.

సంక్షేమం, అభివృద్ధి అజెండాగా..

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



మోటారు సైకిల్‌పై వెళుతూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్ : మీ ఇంట్లో మంచి జరిగితేనే తనకు అండగా నిలబడమని దమ్ముగా చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు పట్టణ పరిధిలో సోమవారం ఉదయం మోటార్ సైకిల్‌పై వెళుతూ ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి అజెండాగా ప్రజల వద్దకు వెళుతున్నామన్నారు. మేనిఫెస్టోలోని హామీలను దాదాపు నూరుశాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. కూటమిగా ఏర్పడిన ప్రతిపక్షాలు ప్రజలకు గతంలో ఇది చేశామని చెప్పే పరిస్థితి లేదని, భవిష్యత్‌లో ఇది చేస్తామని చెప్పినా ఎవరూ నమ్మరన్నారు. ఈ విషయం గ్రహించి అధికార పార్టీపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పట్టణంలో ఎక్కడా ఫిర్యాదులు రాకూడదన్నారు. తణుకు హౌసింగ్ బోర్డు కాలనీ, ఇందిరమ్మ కాలనీ, 3వ వార్డు, మున్సిపల్ కార్యాలయం, కప్పల వెంకన్న సెంటర్, స్త్రీసమాజం రోడ్డు, బ్యాంక్ కాలనీ మీదుగా ఆయన బైక్‌పై పర్యటించారు.

మీరు సిద్ధమా..

తణుకు మున్సిపల్ కార్యాలయం, కప్పల వెంకన్న సెంటర్‌లో రోజూ వారీ కార్మికులతో ఆయన ముచ్చటించారు. సీఎం జగన్ ఇస్తున్న సంక్షేమం అందుతుందా, మీ పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నారా అని ప్రశ్నించారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, మీరు సిద్ధమా అని అన్నారు. దీంతో కార్మికులు మేముసైతం అంటూ మద్దతు పలికారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు దాట్ల సుందరరామరాజు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి సూరిబాబు, సప్పా బలరామకృష్ణ, యడ్లపల్లి సురేంద్ర, కొమ్మోజు రామకృష్ణ, సామంతుల అప్పారావు, మండ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పూర్తిస్థాయిలో ప్రభుత్వ పథకాలు



బెల్లం తయారీ కార్మికులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థి గోపి

యలమంచిలి: జగనన్న ప్రతినిధులుగా మీమంతా మీ ముందుకు వచ్చాం.. ప్రభుత్వ పథకాలన్నీ మీకు పూర్తిస్థాయిలో అందాయని భావిస్తే ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేయండంటూ వైఎస్సార్ సీపీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఓటర్లను అభ్యర్థించారు. పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గానికి ఈశాన్య గ్రామమైన కంచుస్తంభంపాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న చేసిన మేలును వివరించారు. ఈ సందర్భంగా ఉమాబాల మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో నవరత్నాల పేరిట ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌ది అన్నారు. ఆ పథకాలన్నీ మీకు మేలు చేశాయని భావిస్తే మళ్లీ జగనన్నకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని కోరారు. గుడాల గోపి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగి అన్ని కులాల వారికి రాజ్యాధికారం దక్కాలంటే రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, పార్టీ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, బోనం బులివెంకన్న, వినుకొండ రవి, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, ఓదూరి భాస్కరరావు, ఉచ్చుల స్టాలిన్ తదితరులు ఉన్నారు.

అడుగడుగునా నీరాజనం



పి.పోలవరంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు హారతులిస్తున్న మహిళలు

పోడూరు: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఎన్నికల శంఖారావ పాదయాత్రలో భాగంగా సోమవారం పి.పోలవరం గ్రామంలో పర్యటించారు. మహిళలు, వృద్ధులు, యువత ఆయనకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులిచ్చారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ ఆయన ముందుకు సాగారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధిస్తుందనీ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా లబ్ధిదారుల ఇంటికే పథకాలు చేరువచేశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన నవరత్నాల హామీతో పాటు అన్నివర్గాల ప్రజలకు సీఎం జగన్ రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అందించారన్నారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ కుచ్చర్లపాటి పద్మనాభరాజు, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు



ఉండి హైస్కూల్ వద్ద బారులు తీరిన విద్యార్థులు



భీమవరంలో కేంద్రం వద్ద రూమ్ నంబర్లు పరిశీలిస్తున్న దృశ్యం

జిల్లావ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 127 కేంద్రాల్లో తొలిరోజు తెలుగు పరీక్షకు 23,120 మంది విద్యార్థులకు 21,523 మంది హాజరు కాగా 93 శాతం హాజరు నమోదైంది. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లుచేయడంతో విద్యార్థులు పరీక్షా సమయం కంటే ముందుగానే హాజరై వారికి కేటాయించిన గదులను పరిశీలించుకున్నారు. అధికారులు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రాల్లోకి అనుమతించారు. అలాగే ఎస్ఎస్‌సీ ఏపీఓఎస్ఎస్ పబ్లిక్ పరీక్షకు 682 మంది 606 మంది, ఇంటర్ పరీక్షకు 1,290 మందికి 1,198 మంది హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 55 పరీక్షా కేంద్రాలను, డీఈఓ 11 పరీక్షా కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఆరు కేంద్రాలను తనిఖీ చేయగా ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈఓ ఆర్.వెంకటరమణ తెలిపారు.

– భీమవరం

క్లుప్తంగా

భీమడోలులో రూ.2.50 లక్షలు స్వాధీనం



భీమడోలులో పట్టుకున్న నగదును లెక్కిస్తున్న అధికారులు

భీమడోలు: జాతీయ రహదారి భీమడోలు రైల్వే గేటు వద్ద ఓ కారులో తీసుకుని వెళ్తున్న రూ.2.50 లక్షల నగదును సోమవారం రాత్రి భీమడోలు ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రావులపాలెంకు చెందిన జగదీశ్వరరెడ్డి అనే కాంట్రాక్టర్ కూలీలకు వేతనాలు ఇచ్చేందుకు ఏలూరు నుంచి రూ.2.5 లక్షల నగదును రావులపాలెం కారులో తీసుకుని వెళ్తున్నారు. మధ్యలో భీమడోలు రైల్వే గేటు వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారుల బృందం తనిఖీలు చేస్తుండగా.. ఓ కారులో రూ.2.50 లక్షల నగదు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. రూ.50 వేలకు మించి నగదు ఉండడంతో ఈసీ నిబంధనల మేరకు ఆ సొమ్మును స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. కాంట్రాక్టర్ వద్ద గల ధ్రువీకరణ పత్రాలను నియోజకవర్గ ఆర్వోకు చూపిస్తే విచారణ చేసి విడుదల చేస్తారని అధికారులు తెలిపారు. తనిఖీల్లో ఎఫ్‌డీవో భవానీ, సీఎస్ డీటీ ఏ.మాధవరావు, ఎస్సై వై.సుధాకర్, ఏఎస్సై చలపతిరావు, వీఆర్వో వి.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తేలికపాటి ఆహారం.. మంచి నిద్ర

పరీక్షల వేళ విద్యార్థులకు ఆహార నియమాలు

చింతలపూడి: పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఒత్తిడితో సరైన ఆహారం తీసుకోకుండా అశ్రద్ధ చేస్తుంటారు. అలాగే కంటికి సరిపడా నిద్రలేకుండా తెగ చదివేస్తుంటారు. అయితే పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, ఎంత సేపు నిద్రపోవాలి వంటి విషయాలు చింతలపూడి మండలం రాఘవాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.కిరణ్ చైతన్య వివరిస్తున్నారు.

కారం, మసాలా, నూనెలకు దూరంగా ఉండాలి

పరీక్షలో మనం చదివింది గుర్తు పెట్టుకుని.. జవాబు పత్రంలో చక్కగా రాయాలంటే మనకు కావాల్సింది ఆరోగ్యం. మంచి ఆరోగ్యంతో చదివితే ఫలితం బాగుంటుంది. ఇందుకోసం తల్లిదండ్రులు పరీక్షల సమయంలో విద్యార్థులకు తేలికపాటి ఆహారం అందించాలి.

- అధిక కారం, మసాలా, నూనెలతో వండిన ఆహార పదార్థాలు తినకూడదు. తేలికగా జీర్ణమయ్యే ఇడ్లీ, రసంతో భోజనం మంచిది. పెరుగు, మజ్జిగ పరిమితంగా తీసుకోవాలి.
- అందుబాటులో ఉండే తాజా పళ్లు తీసుకోవాలి. ద్రాక్ష, అరటి, అనాస వంటివి ఆరోగ్యానికి మంచిది. పరీక్షలు రాసినన్ని రోజులూ మాంసాహారానికి దూరంగా ఉంటే మంచిది.
- మెదడు చురుగ్గా పని చేయడానికి ప్రొటీన్లు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా చిక్కుడు, కూరగాయలు, పండ్లు తినాలి.
- పరీక్ష రాసి ఇంటికి వచ్చాక తాజా పళ్లు, పళ్ల రసాలు తాగాలి. పెరుగుతో ఆహారం తినడం కూడా మంచిదే.
- సాయంత్రం చదువు ప్రారంభించేటప్పుడు కప్పు టీ తాగాలి. చదవడం అయిపోయాక నిద్రపోయే గంటముందు తేలికపాటి భోజనం తీసుకోవాలి.
- పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకూడదు. రోజులో ఎక్కువ సార్లు పాలు తాగితే మెదడు చురుగ్గా పని చేస్తుంది.



పదో తరగతి విద్యార్థులకు స్టడీ క్యాంప్ (ఫైల్)

6 నుంచి 8 గంటల నిద్ర అవసరం

ప్రతిరోజూ కనీసం 6 నుంచి 8 గంటలు నిద్రపోవడం మంచిది. మెదడు తాజాగా ఉండాలంటే పరీక్షల సమయంలో విద్యార్థులు ఉదయం 4:30 గంటలకు లేచి రాత్రి 10:30 గంటలకు నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. ఉదయం లేచిన వెంటనే కొద్దిసేపు వ్యాయామం చేయాలి. తరువాత ఇడ్లీ, పాలు తీసుకోవడం ఉత్తమం. అనంతరం చదువు ప్రారంభించాలి.



డా.కిరణ్ చైతన్య, రాఘవాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి

చంద్రబాబుకు నా సత్తా చూపిస్తా

ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



నూజివీడు మండలం కంద్రిక గొల్లగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న ముద్దరబోయిన

నూజివీడు: చంద్రబాబుకు తన సత్తా చూపిస్తానని, నూజివీడు నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి దిగుతానని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వెల్లడించారు. మండలంలోని మీర్జాపురం శివారు కంద్రిక గొల్లగూడెంలో సోమవారం ఆయన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014లో తనను వ్యతిరేకించిన వర్గమే ఇప్పుడు కూడా తనకు సీటు రాకుండా చేసిందంటూ చంద్రబాబు సామాజిక వర్గం నాయకులపై పరోక్షంగా ధ్వజమెత్తారు. టీడీపీ పటిష్టానికి పదేళ్ల పాటు శ్రమిస్తే చంద్రబాబుకు సొంత పార్టీల వారు పనికిరాలేదని, ఇతర పార్టీల వారు నచ్చారని దుయ్యబట్టారు. సీటు రాకుండా చేస్తే తాను ఇక్కడ నుంచి వెళ్లిపోతానని భావించారని, అయితే తాను మాత్రం నియోజకవర్గాన్ని వదిలి వెళ్లేదే లేదని స్పష్టం చేశారు. తనను నమ్మిన కార్యకర్తలు, నాయకులకు అండగా ఉండేందుకు రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. వెన్నుపోటు పొడవడంలో రాష్ట్రంలో చంద్రబాబుని మించిన నాయకుడు లేడన్నారు. 2019లో ప్రధాని నరేంద్రమోదీని టెర్రరిస్టు అని, కుటుంబ బంధాలు తెలియవంటూ ఇష్టం వచ్చినట్లు విమర్శించిన చంద్రబాబు మళ్లీ ఏమాత్రం సిగ్గులేకుండా అమిత్‌షా కాళ్లపై పడి పొత్తుకోసం ప్రాధేయ పడ్డాడన్నారు. దీనిని బట్టే చంద్రబాబు వ్యక్తిత్వం ఏంటో అర్థమవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తనకు ఓటు వేసి చంద్రబాబుకు బుద్ధి చెప్పాలన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

కై కలూరు: రోడ్డుపై పశువుని ఢీకొట్టి గాయపడ్డ జాన్‌పేటకు చెందిన యువకుడు సోమవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాన్‌పేట కాల్వగట్టుపై ఉంటున్న కిలాడి రాజ్‌కుమార్(24) ఒక దుకాణంలో పనిచేస్తున్నాడు. ఆదివారం కై కలూరు వర సంజీవిని హాస్పటల్ ఎదురుగా జాతీయ రహదారిపై పశువును ఢీకొట్టి రోడ్డుపై పడ్డాడు. తలకు బలమైన గాయమైంది. స్థానిక ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

జగన్‌కు అండగా నిలబడదాం

- మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



మసీదుపాడులో అంబేడ్కర్ వేదిక వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: ప్రతి గ్రామం, ప్రతి కుటుంబంలో మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కోరారు. సోమవారం రాత్రి మసీదుపాడు గ్రామంలో అంబేడ్కర్ వేదిక వద్ద 'మేము సిద్ధం- మా ఊరు సిద్ధం' కార్యక్రమం గ్రామ సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. తొలుత బీఆర్ అంబేడ్కర్, దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహాలకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ మసీదుపాడు, గోపన్నపాలెం గ్రామాలు వ్యక్తిగతంగా తనకు, వైఎస్సార్‌సీపీకి గుండెకాయ లాంటివన్నారు. గోపన్నపాలెం, మసీదుపాడు, వేగవరం గ్రామాల్లో అర్హులందరికీ ఇళ్ళు, రోడ్లు, డ్రైనేజీలు వేయడానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పెత్తందారులకు, పేదలకు మధ్య జరిగే యుద్ధంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. ఇంగ్లీష్ మీడియాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తే పెత్తందారులందరూ అడ్డుకోవడమే కాకుండా అపహాస్యం చేశారన్నారు. అసెంబ్లీలో మాట్లాడినందుకు తనను సైతం అవహేళన చేశారని, పవన్‌కళ్యాణ్, చంద్రబాబు, లోకేష్, రామోజీరావు పెత్తందారుల పిల్లలంతా విదేశాల్లో ఇంగ్లీష్‌లో చదవాలి, పేద వర్గాలకు చెందిన వారు ఇంగ్లీష్ చదవకూడదా? అని ప్రశ్నించారు. విద్య, వైద్యానికి ఏ రాష్ట్రంలో చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేలాది కోట్లతో రూపురేఖలు మార్చారన్నారు. ప్రధాని రాష్ట్రానికి వచ్చినప్పుడు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు పోలవరం, వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ప్రత్యేక హోదా ప్రస్తావన ఎత్తకపోవడం వారికి రాష్ట్రం పట్ల ఉన్న శ్రద్ధ తెలియజేస్తుందన్నారు. ఎంత సేపు జగన్‌ను ఓడించాలి.. గద్దె దింపాలనే అనే ఊసే తప్ప ప్రజల సంక్షేమంపై దృష్టి లేదన్నారు. దేవుడు ఆశీర్వదించినట్లే ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, దెందులూరు నియోజకవర్గంలో 50 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం తథ్యమన్నారు.

అబ్బయ్య చౌదరి పేదల పక్షపాతి

బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాదిరిగానే దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పేదల పక్షపాతి అన్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమానికి ఆయన కట్టుబడి ఉన్నారన్నారు. అన్నను గెలిపించలేని వాడు- మా పార్టీని ఏం గెలిపిస్తాడని పవన్ కల్యాణ్ గురించి చింతమననేని అన్నాడని.. ఈ రోజు వారి ఫోటోలు పెట్టుకుని, గెలిపించాలని ప్రాధేయపడుతున్నారన్నారు. సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ మాట్లాడుతూ మసీదుపాడు, గోపన్నపాలెం, వేగవరం గ్రామాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే రూ. 41 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారన్నారు. ఇళ్ళ స్థలాలు రానివారికి ఎమ్మెల్యే న్యాయం చేస్తారని, ఇళ్ల పట్టాలు, ఇళ్ళ రుణాలు మంజూరు చేయిస్తారన్నారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మళ్లీ ఎమ్మెల్యేగా విజయం సాధించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో హస్తకళ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.సూర్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, వైస్ చైర్మన్ కాటి సుధాకర్, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రామాంజనేయులు, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, పార్టీ నాయకులు కొండేటి గంగాధరబాబు, తోట పద్మారావు, మాగంటి కృష్ణమోహన్, వీరంకి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మాలల సత్తా చూపించాలి



భీమవరంలో మాట్లాడుతున్న చీకటిమిల్లి మంగరాజు

భీమవరం: ఎస్సీలు ఐక్యంగా రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్న తరుణంలో చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణను తెరపైకి తెచ్చి ఎస్సీల మధ్య చిచ్చుపెట్టారని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని చింతలపూడి, గోపాలపురం, కొవ్వూరు అసెంబ్లీ టికెట్లను మాదిగలకు కేటాయించడం ద్వారా మాలలపై చంద్రబాబుకున్న అక్కసును మరోసారి నిరూపించారని మంగరాజు తీవ్రంగా విమర్శించారు. సోమవారం భీమవరంలో విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబు వల్ల మాలలు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలకు ఒక్కసీటు కేటాయించని టీడీపీ దాని మిత్రపక్షాలను ఎన్నికల్లో మాలలంతా ఒక్కటై ఓడించాలని పిలుపునిచ్చారు. కొవ్వూరు, గోపాలపురం, చింతలపూడి నియోజకవర్గాల్లో మాలలు ఎక్కువ సంఖ్యలో ఉన్నా టికెట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. సమావేశంలో ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పొన్నమండ బాలకృష్ణ, సునీల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి మోసగించిన వ్యక్తికి ఏడాది జైలు

ఏలూరు (టూటౌన్): ఒక యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడైన ఉప్పల నరేష్‌కు ఏడాది జైలు, రూ.2 వేలు జరిమానా విధిస్తూ ఏలూరు ఐదో అదనపు జిల్లా కోర్టు కం మహిళా కోర్టు జడ్జి జి.రాజేశ్వరి సోమవారం తీర్పు వెలువరించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీవీ రామాంజేనేయులు వివరాల ప్రకారం.. 2019లో పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణం నాగరాజు పేటకు చెందిన ఉప్పల నరేష్ అదే ప్రాంతానికి చెందిన ఒక యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసినట్లు కేసు నమోదైంది. ఈ కేసులో నేరం రుజువు కావడంతో జడ్జి ఏడాది జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

గేట్‌లో ఏలూరు విద్యార్థికి 32వ ర్యాంకు



కె.సాయి ఫణీంద్ర, ఏలూరు

ఏలూరు (టూటౌన్): ఇటీవల నిర్వహించిన గేట్ పరీక్షల్లో ఏలూరుకు చెందిన కె.సాయి ఫణీంద్ర 32వ ర్యాంకు సాధించాడు. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా సొంతంగా చదివినట్లు ఫణీంద్ర తెలిపాడు. ఫణీంద్ర తండ్రి కె.సూర్యచంద్రరావు బీఎస్ఎన్ఎల్‌లో డీజీఎం ఫైనాన్స్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సాయి ఫణీంద్ర కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(సీఎస్) విభాగంలో పరీక్ష రాసి ఆలిండియా స్థాయిలో 921 మార్కులు సాధించి 32వ ర్యాంకు పొందాడు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ అధికారులు, సిబ్బంది ఫణీంద్ర తండ్రి సూర్యచంద్రరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

కాలువలో మృతదేహం లభ్యం

భీమవరం: భీమవరంలోని విస్సాకోడేరు వంతెన సమీపంలో ఉన్న గోస్తనీ-వేల్పూరు పంటకాలువలో మృతదేహం గుర్తించినట్లు వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను తెలిపారు. గుర్రపు డెక్క, తూడులో కుళ్లిపోయి ఉన్న మృతదేహాన్ని జేసీబీ సాయంతో తూడు తొలగించిన తర్వాత ఒడ్డుకు తీసుకొస్తామన్నారు.

కాలువలోకి దూకి వ్యక్తి గల్లంతు

భీమవరం పట్టణంలోని యనమదుర్రు కాలువ చిన్నవంతెనపై నుంచి ఓ వ్యక్తి ఆదివారం రాత్రి కాలువలోకి దూకినట్లు అతని బంధువులు సమాచారం ఇచ్చారని సీఐ అడబాల శ్రీను చెప్పారు. అగ్నిమాపక సిబ్బందితో సోమవారం గాలించగా ఆచూకీ లభించలేదన్నారు.

కిందపడి వ్యక్తి మృతి

భీమవరం: భీమవరం వన్‌టౌన్ పరిధిలోని ఓ దుకాణం అరుగుపై సోమవారం మధ్యాహ్నం ఓ వ్యక్తి కూర్చొని కిందకు ఒరిగిపోయి చనిపోయినట్లు సీఐ ఎ.శ్రీను చెప్పారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అతని వివరాలు సేకరించగా విజయవాడకు చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. మృతుడి బంధువులు భీమవరం వచ్చిన తర్వాత మృతికి గల కారణాలు తెలుసుకుని కేసు నమోదు చేస్తామన్నారు.

పాతకక్షల నేపథ్యంలో వ్యక్తిపై గొడ్డలితో దాడి

టి.నరసాపురం: గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.దుర్గామహేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన పాలిమేర నాగరాజు, అదే గ్రామానికి చెందిన అబ్బదాసరి కాంతారావుకు పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరువురి మధ్య గొడవ జరగడంతో, నాగరాజు గొడ్డలితో కాంతారావుపై దాడి చేశాడు. గాయపడిన కాంతారావును ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. నాగరాజుపై కేసు నమోదు చేసి, చింతలపూడి కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించినట్లు ఎస్సై డి.దుర్గామహేశ్వరరావు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం సురక్షితం



కేవీకేలో ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ పొందిన వారికి మెటీరియల్ అందిస్తున్న శాస్త్రవేత్తలు

ఉండి: ప్రకృతి వ్యవసాయం రైతుకు, భూమికి, పర్యావరణానికి రక్షణ అని కేవీకే హెడ్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు అన్నారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని కేవీకేలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని, దీనివల్ల సాగు ఖర్చు తగ్గడమే కాకుండా నికర ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. నేలల ఆరోగ్యంతో పాటు సూక్ష్మజీవుల సముదాయాన్ని పెంచుకోవచ్చన్నారు. జిల్లా రిసోర్స్ పర్సన్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించడం ద్వారా పోషకాల లోపాన్ని అధిగమించవచ్చన్నారు. పశు సంవర్ధక శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జవహర్ హుస్సేన్ మాట్లాడుతూ రైతులు దేశీయ ఆవులను విరివిగా పెంచాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజర్ వై.నూకరాజు మాట్లాడుతూ నవధాన్యాల పంటలు వేసుకుని నేలలను సారవంతం చేయాలని సూచించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ పీ వినయలక్ష్మి, మండల వ్యవసాయాధికారి బీ సంధ్య, డాక్టర్ దెబోరా మెస్సియానా, డాక్టర్ ఏ శ్రీనివాసరావు, బీ రజిత తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరు తేజకు ఐసీఐ అల్ట్రాటెక్ అవార్డు



తేజకు అవార్డు ప్రదానం చేస్తున్న అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన ప్రముఖ సివిల్ ఇంజినీరు సూరత్ తేజకు ప్రతిష్టాత్మక ఐసీఐ అల్ట్రాటెక్ అవార్డు లభించింది. గృహ నిర్మాణ రంగంలో చేసిన కృషికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. తేజకు సోమవారం విశాఖపట్నంలోని రిషికొండ బీచ్ రోడ్డులోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందచేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ దాదాపు 300కు పైగా విభిన్నమైన డిజైన్లతో తేజ రూపొందించిన గృహాలు ఆకర్షణీయంగా భావి ఇంజనీర్లకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. డైట్ కళాశాలలో 2019లో నిర్వహించిన జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లో ఉత్తమ పరిశోధన బృంద సభ్యుడిగా ఎంపిక కావడం ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఇండియన్ కాంక్రీట్ ఇన్‌స్టిట్యూట్ వైజాగ్ సెంటర్ చైర్మన్ సీఎస్వీ సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి కే శ్రీనివాసరావు, కోశాధికారి జీ మాధురి, కార్యవర్గ సభ్యులు కే రాజశేఖర్, ఎస్.ఆదిశేషు, జీ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యాన్ని అడ్డుకుంటాం

సెబ్ జిల్లా సూపరింటెండెంట్ రామకృష్ణ



కైకలూరులో మద్యం పారబోస్తున్న సెబ్ జిల్లా సూపరింటెండెంట్ రామకృష్ణ

కై కలూరు: సార్వత్రిక ఎన్నికల్లో అక్రమ మద్యం సరఫరాను పూర్తి స్థాయిలో అడ్డుకుంటామని ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో(సెబ్) సూపరింటెండెంట్ కె.రామకృష్ణ చెప్పారు. కై కలూరు సెబ్ కార్యాలయం వద్ద రూ.80 వేలు విలువైన మద్యాన్ని పారబోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలో అక్రమ మద్యాన్ని ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టు వద్ద పోలీసు సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు చేస్తామన్నారు. అక్రమ మద్యం సమాచారం తెలిస్తే 9440902434, 9440902448 సెల్ నంబర్లకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సెబ్ కైకలూరు సీఐ డి.సుధ, ఎస్సై బి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

జేమ్స్‌బూన్‌కు ఎక్సలెన్స్ అవార్డు



ఢిల్లీలో అవార్డు అందుకుంటున్న జేమ్స్‌బూన్

గణపవరం: ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక సేవకుడు జేమ్స్‌బూన్‌కు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఏలూరుకు చెందిన ఆయన కొంతకాలంగా గణపవరం, నిడమర్రు మండలాల్లోని భవిత కేంద్రాలలో ఫిజియోథెరపిస్టుగా పనిచేస్తున్నారు. ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహించిన ప్రపంచ వినియోగదారుల హక్కుల కమిషన్ సదస్సులో దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన పలువురికి నేషనల్ ఎక్సలెన్స్ అవార్డులు అందజేయగా.. రాష్ట్రం నుంచి జేమ్స్‌బూన్ అవార్డుకు ఎంపికయ్యారు. గత ఐదేళ్లుగా వైద్య ఆరోగ్య రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ నాగేశ్వరరావు చేతులమీదుగా అందుకున్నారు.

12 కాసుల బంగారం, నగదు చోరీ



వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ సురేష్‌కుమార్

పోలవరం రూరల్: పోలవరం పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో ఒక ఇంట్లో సోమవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. పోలవరం డీఎస్పీ ఎన్.సురేష్‌కుమార్, సీఐ కె.మధుబాబు, ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ఇంటి పరిసర ప్రాంతాలు పరిశీలించారు. బీసీ కాలనీలో ఉంటున్న పంతుల వెంకటేష్ సోమవారం ఉదయం భార్య లక్ష్మితో కలిసి కూలి పనికి వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చే సరికి ఇంటి తలుపులు పగులగొట్టి ఉండడం గుర్తించారు. లోపలికి వెళ్లి చూడగా, బీరువాలో పెట్టిన 12 కాసుల బంగారం, రూ.20 వేల నగదు చోరీ అయినట్లు గుర్తించారు. దీంతో వెంకటేష్ భార్య లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. డీఎస్పీ ఘటనా స్థలానికి చేరుకుని పంతుల వెంకటేష్ నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. 8.30 గంటల ప్రాంతంలో పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో 2,656మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా తొలి రోజు తెలుగు పరీక్షకు 2467మంది విద్యార్థులు హాజరైనట్లు డీవైఈవో రవీంద్రభారతి తెలిపారు. విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా హాల్‌లోకి అనుమతించారు. ఐదుగురు విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని తెలిపారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులకు ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా వైద్యం అందించేందుకు మెడికల్ సౌకర్యాన్ని కల్పించారు.


తాడేపల్లిగూడెం(టీఓసీ): జెడ్పీ ఉన్నత పాఠశాల సెంటర్‌కు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు

తాడేపల్లిగూడెంలో 102మంది గైర్హాజరు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ఎనిమిది సెంటర్‌ల్లో తెలుగు, సంస్కృతం పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించారు. సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. 1752 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 1650 మంది విద్యార్థులు హాజరయ్యారు. 102 మంది హాజరుకాలేదు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డీవైఈఓ కార్యాలయం సిబ్బంది వెల్లడించారు.

అత్తిలిలో 33 మంది గైర్హాజరు

అత్తిలి: మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నిర్వహించిన తెలుగు పరీక్షకు 597 మంది విద్యార్థులకు గాను 564 మంది విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యాశాఖాధికారి ఎస్ రమేష్ తెలిపారు. అత్తిలి మండలంలో కొమ్మర, ఆరవల్లి, బల్లిపాడు, అత్తిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు జరుగుతున్నాయని చెప్పారు.

96 మంది గైర్హాజరు

తణుకు అర్బన్: పదో పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభించడంతో విద్యార్థులు ఉదయం 9 గంటల ప్రాంతానికే ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. తణుకు మున్సిపాల్టీ, తణుకు మండలం కలిపి మొత్తం 2,612 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 96.32 శాతంతో 2,516 మంది పరీక్ష రాసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. 96 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వివరించారు.

ఇరగవరం: మండలంలోని పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మండల విద్యాశాఖ అధికారి ఎస్. శ్రీనివాస్ తెలిపారు. తూర్పు విప్పర్రు, ఇరగవరం, రేలంగి, మూడు సెంటర్లలో మొత్తం 523 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

తణుకు టౌన్: పదో తరగతి పరీక్షలు తణుకు మండలంలోని వివిధ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం తణుకు మండలంలోని మొత్తం 13 సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు 2516 మంది హాజరైనట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు.


తాడేపల్లిగూడెం రూరల్: హాల్ టిక్కెట్ నెంబర్లను పరిశీలిస్తున్న విద్యార్థులు


అత్తిలి: బల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్షలకు హాజరైన విద్యార్థులు


తణుకు అర్బన్: జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

క్లుప్తంగా

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి


ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ మూర్తి

పెంటపాడు: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని తాడేపల్లిగూడెం డీఎస్పీ మూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల శివారు రామచంద్రపురం సెంటర్‌లో మీనవిల్లూరు, రామచంద్రపురం గ్రామాలకు సంబంధించి ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. తొలుత ఆయా గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించారు. ఓటర్లను ప్రలోభపెట్టే ఎటువంటి సంఘటనలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. యువత, మహిళలు నిర్భయంగా ఓటు వేసుకొనేందుకు పూర్తి స్వేచ్ఛ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రమేష్, పెంటపాడు ఎస్సై జి. మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు

తాడేపల్లిగూడెం రూరల్: దోమల నివారణతో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు అన్నారు. సోమవారం మండలంలోని మోదుగగుంట, అప్పారావుపేట గ్రామాల్లో కీటక జనీత వ్యాధులు, వెక్టార్ కంట్రోల్, హైజీన్ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. గ్రామాల్లో ఎవరైనా జ్వర పీడితులు ఉంటే అటువంటి వారిని సమీపంలోని వైద్యశాలలకు తరలించి, వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య కార్యదర్శులు ఝాన్సీలక్ష్మి, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ సురేఖ, రూత్, ఆశాలు, ఆరోగ్య సహాయకులు కాంతారావు, భాస్కరరావు, వలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

యలమంచిలి: దాళ్వాలో కాలువ శివారు భూములకు సైతం సాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని నరసాపురం ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్ చెప్పారు. కాజ గ్రామానికి చెందిన రైతులు కాల్వ శివారు భూములకు సాగునీరు అందడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఆర్డీఓ అధికారులతో కలిసి కాజ గ్రామంలో వరి చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తడారిన చేలను చూపించారు. దీంతో అంబరీష్ అక్కడే ఉన్న ఇరిగేషన్ డీఈ సీహెచ్ సత్యనారాయణ నుంచి వివరణ కోరారు. డీఈ సత్యనారాయణ ప్రస్తుతం వంతుల వారీ విధానం అమలులో ఉందని, ఈ నెల 21న ఈ పంట కాల్వకు వంతు వస్తుందని, ఆ సమయంలో ప్రతి చేనుకు నీరు అందిస్తామని చెప్పారు. దీనిపై అంబరీష్ స్పందిస్తూ ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

చిత్రలేఖన పోటీల్లో ఎంపీయూపీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


చిత్రలేఖన పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎస్సై రాంబాబు

అత్తిలి: విద్యార్థులలో దాగియున్న సృజనాత్మకతను వెలికితీయడానికి అమర్ ఆర్ట్స్ అకాడమి చేస్తున్న కృషి అభినందనీయమని అత్తిలి ఎస్సై వి. రాంబాబు అన్నారు. విజయవాడ డ్రీమ్ చిల్డ్రన్ ఆర్ట్స్ అకాడమి వారు నిర్వహించిన 11వ జాతీయ చిత్రలేఖన పోటీలకు అత్తిలిలో అమర్ ఆర్ట్స్ అకాడమి వారు అత్తిలి మండలంలో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు గీచిన చిత్రలేఖనాలను పంపించారు. వాటిలో ఉత్తమ చిత్రలేఖనాలను పరిశీలించి ప్రతిభ కనబర్చిన 15 మందికి బంగారు, ఐదుగురు విద్యార్థులకు వెండి పతాకాలు, ప్రశంసా పత్రాలను సోమవారం ఎస్సై రాంబాబు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అమర్ ఆర్ట్స్ అకాడమి అధినేత అమర్‌మిత్రా, ఎంపీయూపీ స్కూల్ హెచ్‌ఎం టీపీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పద్యపఠన పోటీలకు ఆహ్వానం

తణుకు: తణుకు నన్నయ భట్టారక పీఠం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉగాదికి నిర్వహించే జిల్లా స్థాయి పద్యపఠన పోటీలకు ఎంట్రీలు ఆహ్వానిస్తున్నట్లు పీఠం ప్రధాన కార్యదర్శి కొల్లి రామచంద్రశర్మ తెలిపారు. మొదటి వర్గం 1 నుంచి 4వ తరగతి వరకు మూడు పద్యాలు, రెండోవర్గం నుంచి 5 నుంచి 7 తరగతుల వరకు నాలుగు పద్యాలు, 8 నుంచి పదో తరగతి వరకు అయిదు పద్యాలు, కళాశాల స్థాయిలో ఆరు పద్యాలు చూడకుండా చదవాలని కోరారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలి


తణుకులో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: వైఎస్సార్ సీపీకి వచ్చే ప్రతి ఓటును ఆయా పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లే బాధ్యత వార్డు ఇన్‌చార్జ్‌లు, ఆ వార్డు నాయకులు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు మంత్రి క్యాంపు కార్యాలయంలో వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు నాయకులతో సోమవారం మంత్రి కారుమూరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని స్వాగతిస్తున్నారని, వార్డుల్లో నాయకులంతా ప్రతి గడపలోను ప్రజల బాగోగులను ఆరాతీయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేసిన సంక్షేమ బాటను ప్రజలకు గుర్తుచేస్తూ ప్రతిఫలంగా ఆయనకు అండగా నిలబడాలనే సూచనలను చేయాలని స్పష్టం చేశారు. పేద, మధ్య తరగతి వర్గాలంతా జగనన్న అందించిన సంక్షేమాన్ని పొంది ఉన్నారని పార్టీకి అండగా నిలబడే విధంగా వారిని సిద్ధం చేయాలని చెప్పారు. మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సమస్యలు ఉంటే పరిష్కారదిశగా ప్రయత్నించాలని, అవసరమైతే నా దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి వార్డు నాయకులతోను మంత్రి కారుమూరి విడివిడిగా సమావేశమై స్థానిక పరిస్థితులను చర్చించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు పట్టణ యూత్ అధ్యక్షుడు చేకొట్టి లలితాశంకర్, తణుకు పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు పిల్లి సూరిబాబు, డాక్టర్ దాట్ల సుందరరామరాజు, సప్పా బలరామకృష్ణ, 34 వార్డుల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

జట్లపాలెంలో రామాలయ శంకుస్థాపన పూజలు

పెంటపాడు: దేవాలయాల నిర్మాణాలు ద్వారా గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. జట్లపాలెం యాదవుల రామాలయ నిర్మాణ శంకుస్థాపన పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఈ ఆలయానికి రూ. 10 లక్షలు మంజూరు చేయగా, గ్రామస్తులు విరాళంగా రూ. 30 లక్షల ఖర్చుతో పనులు ప్రారంభించనున్నట్లు కృష్ణప్రసాద్ తెలిపారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు ముంగర కృష్ణప్రసాద్, రాజ్యలక్ష్మి దంపతులు రూ. 1.10 లక్షలు విరాళంగా అందజేశారు. పురోహితులు భాస్కరరావు శంకుస్థాపనకు సంబంధించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన గ్రామస్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖండవలి మణిరాజు, ఎంపీటీసీ సభ్యురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు కట్టుబోయిన బాస్కరరావు, గవిరి ధనలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ పాశం బులిరమణ, గొన్నూరి కోటయ్య, కోడూరి కాశీ, కుడుప్ల శ్రీను, అత్తిలి సుబ్బారావు, అల్లూరి రామరాజు, గొన్నూరి శ్రీను, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.


జట్లపాలెం యాదవుల రామాలయానికి విరాళాలు అందజేస్తున్న దాతలు

విద్యార్థుల్లో సేవాగుణాన్ని పెంపొందించాలి


ఆకుతీగపాడులో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న ఎన్ఎస్ఎస్ సిబ్బంది

పెంటపాడు: విద్యార్థులు నిస్వార్థసేవ ద్వారా సమాజంలో సేవాగుణాన్ని అలవాటు చేయాలని మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఆకుతీగపాడు బాబు పేర్కొన్నారు. ఆకుతీగపాడు గ్రామంలో పెంటపాడు డీఆర్ గోయంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ఆదేశాల మేరకు గ్రామంలో వారం రోజులపాటు నిర్వహించే ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు సేవాగుణం, దాతృత్వం కలిగి ఉండాలన్నారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైఎస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావులు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమైందన్నారు. శిబిరం ద్వారా సేవామార్గాన్ని ఎంచుకొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి విజయబాబు, కమిటీ సభ్యులు సురేంద్రబాబు, రామచంద్రుడు, కళాశాల సిబ్బందితోపాటు, గ్రామ వార్డు సభ్యులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భీమవరం (ప్రకాశం చౌక్): ఫ్యామిలీ పెన్షనర్స్ పుట్టిన తేదీ నమోదు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు కోరారు. భీమవరం సబ్ ట్రెజరీ కార్యాలయం తనిఖీలో భాగంగా భీమవరం వచ్చిన జిల్లా ఖజానా గణాంక అధికారి ఎ.గణేష్‌ను భీమవరం యూనిట్ కార్యదర్శి పి.సీతారామరాజు, జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గాతల జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేస్తాం

తాడేపల్లిగూడెం: రానున్న ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా, కచ్చితంగా పాటిస్తామని తాడేపల్లిగూడెం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ కె.చెన్నయ్య సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ననుసరించి త్యాగధనులు, సంఘ సంస్కర్తల విగ్రహాలు, రాజకీయ నాయకుల పేర్లతో ఉన్న శిలాఫలకాలను మూసి వేయించామన్నారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించేందుకు మున్సిపల్ కమిషనర్, మండల అభివృద్ధి అధికారులు నోడల్ అధికారులుగా ఏర్పాటు చేసిన బృందాలు ఈ వ్యవహారాలను పర్యవేక్షిస్తాయన్నారు. ప్రచారాలు, సభల నిర్వహణ, మైకుల ఏర్పాటు తదితర అనుమతుల కోసం ఏర్పాట్లు చేశామని, సంబంధిత పత్రాలు, వివరాలు సక్రమంగా ఉంటే వెంటనే ఈ అనుమతులు లభిస్తాయన్నారు. ఎన్నికల్లో అందరూ సమానులే. చర్యలు, నిబంధనల అమలు విషయంలో ఎలాంటి వ్యత్యాసాలుండవని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవహారాలను పర్యవేక్షించేందుకు అధికారులను అందుబాటులో ఉంచడంతో పాటు 08818-229699 నంబరు 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 18 మందిని సెక్టారు ఆఫీసర్లుగా, ఐదుగురిని ఏఆర్‌ఓలుగా, ఇద్దరిని రిజర్వ్డ్‌గా ఉంచామన్నారు. 80 సంవత్సరాలు పైబడిన వారు, దివ్యాంగుల కోసం ఇంటి దగ్గర నుంచే ఓటువేసే సౌలభ్యం కలుగ చేశామన్నారు. ఈ సౌకర్యం కోరిన వారి వివరాలను క్షేత్రస్థాయి సిబ్బంది సేకరించారన్నారు. ఇంటి నుంచి ఓటు వేసే వారి ఇంట్లోలోను ఓటు రహస్య నిబంధన మేరకు తాత్కాలిక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల విధుల్లో వలంటీర్ల సేవలను వినియోగించుబోమన్నారు. నియోజకవర్గంలో 209 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి, తహసీల్దార్ బండ్రెడ్డి మురళీకృష్ణ, ఎన్నికల డీటీ అనురాధలు పాల్గొన్నారు.


విలేకర్లతో మాట్లాడుతున్న గూడెం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కె.చెన్నయ్య, చిత్రంలో తహసీల్దార్ బి.మురళీకృష్ణ

మహిళల ఆర్థికాభివృద్ధికి కుట్టు శిక్షణ

తాడేపల్లిగూడెం రూరల్: మహిళలు ఆర్థికాభివృద్ధికి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించినట్లు మహిళా చైతన్య సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవిప్రకాష్ అన్నారు. సోమవారం మండలంలోని కొండ్రుప్రోలు గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మహిళా చైతన్య సేన రాష్ట్ర కార్యదర్శి బేతాళ జయసుధని మహిళా కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకట్రావు, జిల్లా మహిళా చైతన్య సేన అధ్యక్షురాలు దిర్శిపాముల పుష్ప, గౌరవ సహాధ్యక్షుడు చీలి మోహనరావు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.


కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మహిళ చైతన్య సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవిప్రకాష్

మార్చిలోనే వేసవి తాపం

● భానుడు భగభగ ● క్రమేపీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

తణుకు: మార్చిలోనే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మధ్యాహ్నం 12 గంటలు దాటితే ఇళ్ల నుంచి బయటకు రాలేని దుస్థితి నెలకొంది. ఉదయం 9 గంటల నుంచే సూర్యుడు భగభగ మండిపోతున్నాడు. మధ్యాహ్న సమయంలో ఉక్కబోతతో కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. రాత్రిపూట కనిష్ట స్థాయికి చేరుతున్నాయి. రాత్రి చలి అల్లాడిస్తోంది. పగటి పూట మాత్రం ఎండవేడిమి విసుగెత్తిస్తోంది. సోమవారం గరిష్ట ఉష్ణోగ్రత 36 డిగ్రీలు కాగా కనిష్ట ఉష్ణోగ్రత 24 డిగ్రీలుగా నమోదైంది. వారం రోజుల క్రితం గరిష్ట ఉష్ణోగ్రత 32 డిగ్రీలుగా నమోదు కాగా గణనీయంగా పెరుగుదల కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే ఏప్రిల్, మే, జూన్ నెలలు ఎలా ఉంటాయో ఊహిస్తేనే జనం హడలెత్తిపోతున్నారు.

సాధారణానికి భిన్నంగా...

సాధారణంగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఆకాశం మేఘావృతమై ఎండల తీవ్రత అంతగా ఉండదు. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ సాయంత్రం మేఘాలు కమ్ముకుని చిరుజల్లులు పడేవి. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి అయిదారేళ్లుగా కనిపించడంలేదు. వర్షాకాలంలోనూ ఎండల తీవ్రత అధికంగా ఉంటోంది.


ఎండ తీవ్రత కారణంగా నిర్మానుష్యంగా జాతీయ రహదారి

సాధారణంగా జూన్ రెండో వారంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించి వాతావరణం చల్లబడుతుంది. అయితే ఇందుకు భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండల ప్రభావం కూడా క్రమేపీ పెరుగుతోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మార్చిలోనే ఎండల తీవ్రత అధికంగా ఉంది. దీంతో సామాన్య జీవనానికి విఘాతం కలుగుతోంది. వృద్ధులు, పిల్లలు, యువకులు అని తేడా లేకుండా అందరూ అల్లాడుతున్నారు. గత వారం రోజులుగా ఎండల తీవ్ర అధికంగా అధికంగా ఉంటోంది. ఇలా భిన్నమైన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉపశమన చర్యలకు ప్రణాళికలు...

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలో వేసవి ఉపశమన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది. ప్రతి ఏటా ఏర్పాటు చేసినట్లుగానే ఈ సారి కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. చలివేంద్రాలు నిర్వహించడంతోపాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో తాగునీరు, మజ్జిగ పంపిణీ చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో స్కూల్ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడంపై అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.